క్లుప్తంగా

వసతిగృహాలను సందర్శించిన కలెక్టర్ పమేలా సత్పతి



మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

హుజూరాబాద్: హుజూరాబాద్‌లోని ఎస్సీ బాలికల, కేసీ క్యాంప్‌లోని బీసీ బాలికల వసతి గృహాలను కలెక్టర్ పమేలా సత్పతి శుక్రవారం సందర్శించారు. ఈసందర్భంగా హాస్టల్ విద్యార్థుల గదులను పరిశీలించారు. విద్యార్థులకు ఇస్తున్న ఆహారం, వసతులను గూర్చి వార్డెన్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, ఆర్డీవో రమేశ్‌బాబు, తహసీల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

'నాస్'పై టీచర్లతో సమావేశం



బలరాంను సన్మానిస్తున్న టీచర్లు, అధికారులు

జమ్మికుంట: పట్టణంలోని బాలుర పాఠశాలలో శుక్రవారం నాస్(నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే)పై స్కూల్ కాంప్లెక్స్ మండల రెండో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 2024 నవంబర్‌లో జరిగే నాస్‌పై పిల్లలకు ఎలా మార్గదర్శకం చేయాలనే విషయాలపై అధికారులు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు. గత మాక్ నాస్ టెస్ట్ నిర్వహణ ఫలితాలను చర్చించారు. విద్యార్థులకు మెలకువలతో బోధన చేసి నాస్‌కు ఎంపిక జరిగేలా కృషి చేయాలన్నారు. అనంతరం జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గుడిమిల్ల బలరాంను అధికారులు, ఉపాధ్యాయులు శాలు వాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మండల నోడల్ అధికారి హేమలత, క్లస్టర్ నోడల్ ఆఫీసర్ వేణుగోపాల్, ఇన్‌చార్జి హెచ్‌ఎం రవీందర్‌రెడ్డి, ఆర్పీలు కోట శ్యామ్‌కుమార్, సరిత, తోట వేణుగోపాల్, శ్రీనివాస్, ఉమాదేవి, కిషన్‌రెడ్డి, మండల ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

వైద్య శిబిరం



పరీక్షలు చేస్తున్న డాక్టర్ మహోన్నత పటేల్

జమ్మికుంట: పట్టణంలోని 30 వార్డులో వావిలాల పీహెచ్‌సీ డాక్టర్ మహోన్నత పటేల్, వావిలాల గ్రామంలో డాక్టర్ కార్తీక్ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరాలు నిర్వహించారు. 115 మందికి పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. పది మంది జ్వరపీడితుల రక్త నమూనాలను సేకరించి పరీక్షల కోసం ల్యాబ్‌కు పంపించారు. జమ్మికుంట సబ్ సెంటర్ ఏరియాలోని అంగన్‌వాడీ కేంద్రంలో డాక్టర్ చందన వయసుకు తగిన బరువు, ఎత్తు, పోషకాహారం లోపాలు ఉన్న పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, అరుణ, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, వార్డు కౌన్సిలర్ లావణ్య, ఎఎన్‌ఎంలు సాజిదా, పర్వీన్, హైమావతి, రజిత, రాధ ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

చొప్పదండి: దేశీయ వ్యవసాయ శిక్షణలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 40 మంది ఇన్‌పుట్ డీలర్లకు మండలంలోని పెద్దకుర్మపల్లికి చెందిన జాతీయ ఉత్తమ రైతు అవార్డు గ్రహీత మావురం మల్లికార్జున్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సమగ్ర, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్న విభిన్న వరి వంగడాల గూర్చి అడిగి తెలుసుకున్నారు. రైతు ఆచరిస్తున్న కొత్త వంగడాలను ఇన్‌పుట్ డీలర్లకు వివరించారు. ఇన్‌పుట్ డీలర్లకు డిప్లొమా ఇన్ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ సర్వీస్‌పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో డీఏపీ ఎఫ్‌టీసీ ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ చత్రునాయక్, ఫెసిలేటర్ రాంచంద్రారావు, ఎఫ్‌టీసీ వ్యవసాధికారి మమత పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్ ఇటీవల ఎస్‌ఐగా పదోన్నతి పొందాడు. గురువారం మండల పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో లక్ష్మణ్, కుటుంబ సభ్యులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సత్యనారాయణ, జిల్లా కోకన్వీనర్ శ్రీనివాస్, జిల్లా సంఘం కన్వీనర్ శ్రీనివాస్, రమేశ్, సదానందం, రాంపూర్ గ్రామ సంఘం అధ్యక్షుడు గణేశ్, మాజీ సర్పంచ్ మనోహర్, రంగాపూర్ గ్రామ సంఘం అధ్యక్షుడు సమ్మయ్య, రామచంద్రం, శాలపల్లి గ్రామం సంఘం నాయకులు అశోక్, హుజూరాబాద్ పట్టణ సంఘం నాయకులు చంద్రశేఖర్, భిక్షపతి, చేనేత ఐక్యవేదిక నాయకులు సాయి తదితరులు ఉన్నారు.

ఏళ్లుగా అవే తిప్పలు



రేకొండ-మొగిలిపాలెం గ్రామాల మధ్య వరద నీటితో నిలిచిన రాకపోకలు



రేకొండ-ఎగ్లాస్‌పూర్ గ్రామాల మధ్య వరదలో వాహనం తరలిస్తూ..

- భారీ వర్షాలకు రేకొండకు రెండువైపులా వరదలు
- మొగిలిపాలెం, ఎగ్లాస్‌పూర్‌కు రాకపోకలు బంద్

చిగురుమామిడి: రేకొండ గ్రామానికి రెండువైపులా వర్షాలతో హైలెవల్ బ్రిడ్జిల్లేక రాకపోకలు నిలిచిపోతున్నాయి. ఈనెలలో కురిసిన భారీ వర్షాలకు రేకొండ-మొగిలిపాలెం ద్వారా కరీంనగర్ వెళ్లే రహదారిపై భారీగా వరద నీరు ప్రవహించడంతో.. దాదాపు 4 రోజులపాటు రాకపోకలు నిలిచిపోయాయి. కరీంనగర్ జిల్లా కేంద్రానికి వివిధ పనుల నిమిత్తం వెళ్లేవారు, ఉద్యోగులు, విద్యార్థులు బస్సుల రాకపోకలు నిలిచి వెళ్లలేకపోయారు. రేకొండ-ఎగ్లాస్‌పూర్ గ్రామాల మధ్య హైలెవల్ బ్రిడ్జి లేక వర్షాలకు భారీ వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. ఈ రహదారి గుండా హుజూరాబాద్, కేశవపట్నం, సైదాపూర్ మండలాలకు వెళ్లలేకపోయారు. 20 సంవత్సరాలుగా రేకొండ గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నా.. ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేలు హైలెవల్ బ్రిడ్జిలు మంజూరు చేయలేకపోయారు. దీంతో ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ బ్రిడ్జిలను మంజూరు చేయించాలని రేకొండ గ్రామస్తులు కోరుతున్నారు.

నాలుగువైపులా రహదారులు..

రేకొండకు నాలుగువైపులా మొగిలిపాలెం, బొమ్మపల్లి, చిగురుమామిడి, ఎగ్లాస్‌పూర్ గ్రామాలకు బీటీ రోడ్డు సౌకర్యముంది. ఒక్క కరీంనగర్ వెళ్లేందుకు మాత్రమే ఆర్టీసీ బస్సు ఉంది. మిగిలిన మూడువైపులా ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యం కల్పించలేకపోయారు. ముఖ్యంగా చిగురుమామిడి మండల కేంద్రానికి ప్రభుత్వ కార్యాలయాలకు ఆయా పనుల నిమిత్తం వెళ్లాలంటే బస్సు సౌకర్యం లేదు. చాలామంది కాలినడకన, ద్విచక్ర వాహనాలపై వెళ్తున్నారు. కనీసం ఆటోలు కూడా ఈ మార్గంలో నడవటం లేదు. దీంతో గ్రామస్తులు సరైన రవాణా సౌకర్యం లేక నానా యాతన పడుతున్నారు.





కానిగంటి మల్లికార్జున్

మానకొండూర్: మండలంలోని చెంజర్ల, ఖాదర్‌గూడెం గ్రామాల గుండా వెళ్తున్న ఎంఎంఆర్ ఉపకాలువలో గడ్డి, పిచ్చి మొక్కలు, ముళ్లపొదలు ఏపుగా పెరిగాయి. వీటిని తొలగించక పోతే చివరి ఆయకట్టుకు సాగునీరు అందదు. సంబంధిత అధికారులు కాలువలో పెరిగిన గడ్డి, పిచ్చిమొక్కలు, ముళ్లపొదలు, అలాగే షీల్ట్‌ను తొలగింపజేయాలి.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి
వేణుగోపాల్, ఎస్సారెస్పీ డీఈ, సెల్ నం : 99081 06623

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9848408781, 8790144227, 9553955664

విద్యార్థులతో స్వచ్ఛతాహీ సేవ ప్రతిజ్ఞ

చొప్పదండి: పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమంలో భాగంగా అధికారులు విద్యార్థులతో ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. పరిసరాల శుభ్రత, తడి, పొడిచెత్తపై అవగాహన కలిగించారు. మున్సిపల్ కమిషనర్ నాగరాజు, మేనేజర్ ప్రశాంత్ కుమార్, హెచ్‌ఎం రాజిరెడ్డి, మల్లేశం, నరేశ్, గంగయ్యగౌడ్, ఇప్పనపల్లి సాంబయ్య, దండె కృష్ణ పాల్గొన్నారు.

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని సింగాపూర్ గ్రామం వీఎస్‌ఆర్ డిగ్రీ కళాశాలలో ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లు స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ శనిగరపు రజిత మాట్లాడారు. ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ తిరుపతి, కోఆర్డినేటర్ పోతిరావ్ హరీశ్ ఉన్నారు.

జమ్మికుంట: ప్లాస్టిక్ రహిత సమాజ నిర్మాణంలో మహిళ పాత్ర కీలకమని, అందుకు మహిళా సంఘాలు, సభ్యులు కృషి చేయాలని మున్సిపల్ కమిషనర్ ఎండీ అయాజ్ అన్నారు. మున్సిపల్ కార్యలయంలో స్వచ్ఛతాహీ సేవలో భాగంగా ప్లాస్టిక్ నిర్మూలనపై మహిళా సంఘం సభ్యులకు అవగాహన కల్పించారు. మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, ఇంచార్జి టీఎంసీ మానస, హెల్త్ అసిస్టెంట్ మహేశ్, ఎన్విరాల్‌మెంట్ ఇంజినీర్ శ్రీకాంత్, సీఎల్‌ఆర్పీ జ్యోతి, ఆర్పీలు ఉమాదేవి, విజయలక్ష్మి, అనూష, భాగ్యలక్ష్మి షాహిన సంఘం సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జమ్మికుంట కమిషనర్ ఎండీ అయాజ్

చిగురుమామిడి: పరిసరాల శుభ్రత అందరి బాధ్యతగా గుర్తించాలని, నిల్వనీటితో దోమలు వృద్ధి చెందుతాయని ఎంపీడీఓ ఖాజామొయినొద్దీన్ అన్నారు. ఇందుర్తిలో పలువార్డులను సందర్శించారు. మురుగుకాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. అనంతరం స్వచ్ఛతాహీ సేవ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు.

దరఖాస్తుల ఆహ్వానం



సైదాపూర్: సోమారం ఆదర్శ పాఠశాలలో రసాయన శాస్త్రం బోధించడానికి అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపాల్ బండారి సంపత్‌కుమార్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. రసాయనశాస్త్రంలో పీజీ, బీఈడీ, టెట్ ఉత్తీర్ణులైనవారు అర్హులని, ఎంపికైన అభ్యర్థికి తరగతి బోధన ఆధారంగా గరిష్ఠంగా రూ.18,200 వేతనం చెల్లిస్తామన్నారు. ఆసక్తి కలిగినవారు ఈ నెల 24వ తేదీలోపు పాఠశాలను సంప్రదించాలని పేర్కొన్నారు.

బీజేపీ నాయకులను సన్మానించిన కేంద్ర మంత్రి



నాయకులను సన్మానిస్తున్న కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

రామడుగు: మండలంలోని రంగసాయిపల్లి బూత్ కమిటీలతో పాటుగా పలు గ్రామాల బూత్ కమిటీ సభ్యులను శుక్రవారం కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ సన్మానించారు. ఎంపీ ఎన్నికల్లో రంగసాయిపల్లి బూత్ నుంచి 80 శాతం ఓట్లు వచ్చేలా కృషి చేసినందుకు కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గ్రామ బూత్ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసాచారి, మండల శేఖర్, శక్తి కేంద్రం ఇన్‌చార్జి కట్ట రవీందర్, జిట్టవేని అంజిబాబు, నీలం రవి, లింగంపల్లి శ్రీనివాస్, కనకయ్య, శేఖర్, శ్రీరామ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

హుజూరాబాద్‌రూరల్: పట్టణ శివారు కేసీ క్యాంపులోని అమర్ మసీద్ నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. డివిజన్ మజీద్, ఈద్గా కబరస్తాన్ మేనేజ్‌మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం మసీద్ కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా అబిద్, ఉపాధ్యక్షుడిగా దావత్ అలీసిద్ధి, జనరల్ సెక్రెటరీ ఇమ్రాన్, జాయింట్ సెక్రెటరీ ముజాహిద్, ట్రెజరర్ అఫ్జల్, కార్యవర్గ సభ్యులుగా అబ్దుల్ రహీం, దావూద్ అలీ, ఫాజిల్, జావిద్, హర్షత్, ఇంతియాజ్, షాహినవాజ్, సోహెబ్ ఎన్నికయ్యారు.

నియామకం

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామశాఖ సీపీఎం కార్యదర్శిగా వడ్ల రాజును ఎన్నుకున్నట్లు జిల్లా కమిటీ సభ్యుడు రాజిరెడ్డి తెలిపారు. గ్రామంలో శుక్రవారం సీపీఎం మహాసభ నిర్వహించారు. సభలో యుగేందర్, సదానందం, సూరయ్య, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ సర్వసభ్య సమావేశం

జమ్మికుంట: మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అధ్యక్షతన కమిషనర్ అయాజ్ ఆధ్వర్యంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా 30 వార్డుల్లోని సీసీరోడ్లు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు, బతుకమ్మ, దసరా పండుగ ఏర్పాట్లు, ఇతర బిల్లుల చెల్లింపునకు సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి, మేనేజర్ రాజిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ వాణి, ఏఈ నరేశ్, టీపీఓ శ్రీధర్ కౌన్సిల్ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

✦ నిధులు విడుదలకు కృషి

జమ్మికుంట: దళితబంధు లబ్దిదారులకు రెండో విడుత నిధులు విడుదలకు కృషి చేస్తానని కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. నిధులు విడుదల చేయించాలని నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ దళితబంధు సాధన సమితి సభ్యులు ప్రణవ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు దృష్టికి తీసుకెళ్తానని, నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని ప్రణవ్ హామీ ఇచ్చారు.

✦ పెరటి కోడిపిల్లల పంపిణీ

రామడుగు: మండలంలోని షానగర్, రామడుగు, శ్రీరాములపల్లి గ్రామాలకు చెందిన వంద మంది ఎస్సీ లబ్ధిదారులకు పీవీఎన్‌ఆర్ వెటర్నరీ యూనివర్సిటీ, కోరుట్ల వెటర్నరీ కాలేజీ ఆధ్వర్యంలో శుక్రవారం హెడ్యూల్డ్ కులాల సబ్‌ప్లాన్‌లో భాగంగా అధికారులు పెరటి కోడి పిల్లలను పంపిణీ చేశారు. అసోసియేట్ డీన్ డాక్టర్ దాసరి శ్రీనివాస్ మాట్లాడుతూ.. లబ్ధిదారుడికి పెరటి కోడి పిల్లలతో పాటుగా దాణా, నీటితొట్టీలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని, కుటీర పరిశ్రమగా చేసుకొని లబ్ది పొందే అవకాశం ఉందని, అదనపు ఆదాయం పొందే అవకాశం ఉంటుందన్నారు.

✦ 'ఫిర్యాదు పట్టించుకోవడంలేదు'

రామడుగు: కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో బీఆర్‌ఎస్ కార్యకర్తలు, నాయకులు నూతన గ్రామ పంచాయతీ భవనం నిర్మాణం చేయనివ్వడంలేదని అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోని పరిస్థితి ఏర్పడిందని జిల్లా మహిళ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న శుక్రవారం ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ వద్ద ఉన్న హనుమాన్ దేవాలయం అనుమతి లేకుండా కూల్చేశారని, తన ఇంటికి ఇబ్బంది ఉందని డీపీవో, ఎంపీవోతో పాటు పలువురు అధికారులకు ఫిర్యాదు చేసినా వ్యతిరేకులకు అనుమతి ఇచ్చారని, మహిళా నాయకురాలిని వేధింపులకు గురి చేస్తున్నారని అధికారులు ఇప్పటికీ బీఆర్‌ఎస్ నాయకులకే పనులు చేస్తున్నారని, కలక్టర్ పట్టించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

✦ మార్క గోపాల్ మృతి తీరని లోటు

చిగురుమామిడి: అనారోగ్య కారణాలతో మృతిచెందిన మార్క గోపాల్ మృతి సీపీఐకి తీరని లోటని పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ అందె స్వామి అన్నారు. శుక్రవారం నాయకులతో కలిసి మండలంలోని ఇందుర్తిలో మృతదేహానికి నివాళి అర్పించారు. చనిపోయేదాకా సీపీఐలో అలుపెరుగని పోరాటం చేశాడని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

క్రైం వార్తలు

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

గన్నేరువరం: మండల కేంద్రానికి చెందిన మంగళరాపు రాయమల్లు(55) గురువారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై తాండ్ర నరేశ్ తెలిపిన వివరాలు.. వ్యవసాయ భూమికి సంబంధించిన విషయంలో గ్రామానికి చెందిన పుల్లెల తిరుపతి, ఆంజనేయులు, దొగ్గల అనసూర్య, ప్రదీప్ వేధింపులకు గురిచేయడంతోనే ఆత్మహత్య చేసుకున్నాడని భార్య రమ ఫిర్యాదు మేరకు శుక్రవారం కేసు నమోదు చేశామని ఎస్సై వివరించారు.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

ఇల్లందకుంట: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసుల తెలిపిన వివరాలు.. పెద్దపల్లి జిల్లా మీర్జంపేట గ్రామానికి చెందిన మండ సురేశ్ (35) ఈ నెల 19న బంధువుల ఇంటికెళ్లి జమ్మికుంటకు వస్తున్నక్రమంలో మల్రివానిపల్లి గ్రామ శివారులోని కెనాల్ వద్ద బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్రంగా గాయపడగా స్థానికులు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి తల్లి మండ వీరమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ రవి వివరించారు.

కంటైనర్‌లో పశువులు తరలింపు

చిగురుమామిడి: కంటైనర్‌లో అక్రమంగా తరలిస్తున్న పశువులను పట్టుకున్నామని ఎస్సై బి. రాజేశ్ తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నం కొండాపూర్‌లో వాహన తనిఖీలు చేస్తుండగా హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వైపు వెళ్తున్న కంటైనర్‌ను తనిఖీ చేయగా అందులో ఐదు ఎడ్లు, మూడు ఆవులు, రెండు లేగదూడలు ఉన్నాయన్నారు. వాహన డ్రైవర్ సాదిక్ ఖురేషిని విచారించగా హుస్నాబాద్ అంగడి నుంచి హైదరాబాద్‌లో విక్రయించేందుకు తరలిస్తున్నట్లు చెప్పాడని, ఎలాంటి అనుమతి లేకుండా తరలిస్తుండగా డ్రైవర్, ఓనర్ సాజిద్‌పై కేసు నమోదు చేశామని, పశువులను కొండాపూర్ శివారులోని గోశాలకు తరలించామన్నారు.

గీత కార్మికుడికి గాయాలు

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన తాడూరి కుమారస్వామి గురువారం తాటిచెట్టు పైనుంచి పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండటంతో వరంగల్ ఎంజీఎంకు తీసుకెళ్లారు.

ఎస్సారెస్పీ కాలువ భూమిలో సీసీ రోడ్డు నిర్మాణం

పోలీసులకు ఫిర్యాదు



నిర్మాణం ఆపాలంటున్న డీఈ రాము, గ్రామస్తులు

జమ్మికుంట: మున్సిపల్ పరిధి రామన్నపల్లిలోని ఎస్సారెస్పీ కాలువ భూమిని ఆక్రమించి సీసీరోడ్డు నిర్మిస్తున్నారని హుజూరాబాద్ ఇరిగేషన్ డీఈ బి.రాము శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామస్తుల ఫిర్యాదుతో నీటిపారుదల అధికారులు ఆక్రమణ స్థలం వద్దకు చేరుకొని పనులు ఆపాలని హెచ్చరించినా వినకపోవడంతో సీసీరోడ్డు వేస్తున్న పూరెళ్ల రాకేశ్, మేడిపల్లి రవీందర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. రామన్నపల్లిలో కాలువ భూమి రోడ్డు పక్కన అనాధికారికంగా ఏర్పాటు చేసిన ఓ వెంచర్ కోసం ఎస్సారెస్పీ భూ ఆక్రమణకు పాల్పడగా అధికారులు, గ్రామ మాజీ ఉప సర్పంచ్ ఓదేలు, గ్రామస్తులు పనులు నిలిపి వేయాలని తెలిపినప్పటికీ వెంచర్ కోసం సీసీరోడ్డు వేస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

మున్సిపల్ ఆఫీసు ఎదుట కార్మికుల ఆందోళన



ఆందోళన చేస్తున్న కార్మికులు

హుజూరాబాద్: మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం కార్మికులు ఆందోళనకు చేపట్టారు. మధ్యాహ్నం విధులకు హాజరైన కార్మికులు తమలోని 15 మందిని మున్సిపల్ పాలకవర్గం తొలగిస్తున్నారనే సమాచారంతో విధులకు హాజరు కాకుండా మున్సిపల్ అధికారులు, పాలకవర్గానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొత్త వారిని నియమించడానికి పాలకవర్గం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. 142 మంది అవుట్ సోర్సింగ్ కార్మికులు పనిచేస్తుండగా 12 మందిని పారిశుధ్య పనులకు కాకుండా ఇతర పనులకు వినియోగించడం ఏంటని, అందరికీ ఒకే వేతనం ఇస్తున్నప్పుడు ఇతర పనులకు ఎలా వినియోగిస్తారని ప్రశ్నించారు. కొంతమంది ఆరోగ్యం బాగా లేక పనికి రావడం లేదని, వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం సమంజసం కాదని కమిషనర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. అనంతరం కమిషనర్ సమ్మయ్య మాట్లాడుతూ.. కార్మికులను ఎవరిని తొలగించే ఉద్దేశం లేదని, కేవలం కొంత కాలంగా విధులకు హాజరు కాని వారిని మందలించే ఉద్దేశం తప్పావేరేది లేదన్నారు. పట్టణ పరిశుభ్రతకు కార్మికులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. కమిషనర్ హామీతో కార్మికులు ఆందోళన విరమించారు.

పరిసరాల శుభ్రతతో వ్యాధులు దూరం

మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక



పనులను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ రాధిక

హుజూరాబాద్: పరిసరాల శుభ్రతతోనే వ్యాధులు దరిచేరవని మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక అన్నారు. శుక్రవారం డ్రై డేలో భాగంగా మున్సిపల్ పరిధి 8, 10వ వార్డుల్లో పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడారు. మురుగు కాలువల్లో చెత్తాచెదారం వేయకుండా ప్రతిరోజూ ఇంటింటికీ వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాల్లో వర్షపు, మురుగునీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బోరగాల శివకుమార్, గోవిందుల స్వప్న, కమిషనర్ సల్వాది సమ్మయ్య , కార్యాలయ మేనేజర్ ఆర్. భూపాల్‌రెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ యం. కిషన్‌రావు, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

చొప్పదండి: సిరిసిల్లలో ఈ నెల 22 నుంచి జరిగే రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ తెలిపారు. జట్టు తరుపున బాలుర విభాగంలో ఆశ్రిత్, అబ్దుల్లా, బాలికల విభాగంలో వైష్ణవి, అంకిత, అక్షయ, అంజలి ఎన్నికయ్యారని శుక్రవారం విద్యార్థులను హెచ్‌ఎం వైద్యుల రాజిరెడ్డి, పీడీ కె. కృష్ణ, ఉపాధ్యాయులు శారద, పద్మ అభినందించారు.

ఎస్‌జీఎఫ్ జిల్లా పోటీలకు..

రామడుగు: మండలంలోని వెలిచాల జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం కన్నం రమేశ్ తెలిపారు. అండర్- 17 కబడ్డీలో మధుప్రియ, సంజన, మహర్షి, ఖోఖోలో శ్రీవిద్య, హర్ష, మహిత, మహర్షి, సాయిచరణ్, చరణ్‌తేజ, వాలీబాల్‌లో చరణ్‌తేజ, ఆదిత్య, అథ్లెటిక్స్‌లో శివరాయ్, అండర్ -14 కబడ్డీలో అరుంధతి, నిఖిల్, ఖోఖోలో అనిత, నిఖిల్, వాలీబాల్‌లో నిఖిల్ ఎంపికయ్యారని శుక్రవారం విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో పాఠశాల పీడీ దత్తాత్రేయ శర్మ, ఉపాధ్యాయులు జీవీ పద్మలతాదేవి, సుజాత, శ్రీనివాస్‌రెడ్డి, అలీమొద్దీన్, మల్లేశం, పుష్పలత, రమేశ్ పాల్గొన్నారు.

కరాటేలో సిల్వర్ పతకం

శంకరపట్నం: జాతీయ కరాటే పోటీల్లో వెండి పతకం సాధించిన విద్యార్థినిని శుక్రవారం కేశవపట్నం ఎస్సై రవి అభినందించారు. 15న కరీంనగర్ అంబేడ్కర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన పోటీల్లో మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన ఊకంటి సన్నిహిత అత్యంత ప్రతిభ కనబర్చి పతకం సాధించినట్లు కరాటే మాస్టర్ జలీల్ తెలిపారు. బాలికలు చదువుతో పాటు కరాటే, క్రీడల్లో రాణిస్తున్నారని, గ్రామీణ ప్రాంతానికి చెందిన సన్నిహిత వెండి పతకం సాధించడం గర్వకారణమని ఎస్సై పేర్కొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో సీమంతం, అన్నప్రాసన

గన్నేరువరం: సంపూర్ణ ఆరోగ్యానికి గర్భిణులు, బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం ఎంతో అవసరమని ఐసీడీఎస్ సీడీపీవో శ్రీమతి అన్నారు. మండలకేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభకు ముఖ్య అతిథిగా హాజరై గర్భిణులకు సీమంతం, పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని వైద్యాధికారి ఉపేందర్ వివరించారు. ఏపీఎం లావణ్య, ఎంపీవో శ్రీనివాస్, నాయబ్ తహసీల్దార్ నర్సింహచారి, పోషణ్ అభియాన్ కోఆర్డినేటర్, ప్రణీత, సూపర్‌వైజర్ ఇశ్రత్ సుల్తానా, అంగన్‌వాడీ టీచర్లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

మానకొండూర్‌రూరల్: మండలంలోని వేగురుపల్లి గ్రామం అంగన్‌వాడీ సెంటర్‌లో గర్భిణులకు, బాలింతలకు పోషకాహారం అవగాహన కల్పించారు. డీఆర్డీఓ పీడీ, మండల ప్రత్యేకాధికారి శ్రీధర్, ఏపీఎం నిరంజన్, సూపర్‌వేజర్ వెంకటలక్ష్మి, గ్రామస్తులున్నారు.

రామడుగు: అంగన్‌వాడీ కేంద్రాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజే శ్వరీ కోరారు. రంగసాయిపల్లి అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఏసీడీపీవో నర్సింగరాణి, సూపర్‌వైజర్ సుధారాణి, వైద్యాధికారి అరుణ, నార్డినేటర్ కవితదేవి, పంచాయతీ కార్యదర్శి ఉమారాణి, సీహెచ్‌వో వీరన్న, అంగన్‌వాడీ టీచర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇల్లందకుంట: మండలంలోని సీతంపేట అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్వైజర్ జ్యోతి ఆధ్వర్యంలో పోషణ మాసం నిర్వహించారు. మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్‌రావు, ఎంపీడీఓ పుల్లయ్య, డాక్టర్లు తులసీదాస్, కళ్యాణ్, హెల్త్‌సూపర్‌వైజర్స్ శ్యామల తదితరులు పాల్గొన్నారు.

శంకరపట్నం: మండలంలోని మొలంగూర్, ధర్మారం అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం నిర్వహించారు. తహసీల్దార్ భాస్కర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కవిత,స్రవంతి ఉన్నారు.

తిమ్మాపూర్: మండలంలోని నేదునూరులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిశోర బాలికల పోషణ, ఆరోగ్యంపై అవగాహన కల్పించారు. రక్తహీనత లేకుండా తీసుకోవాల్సిన ఆహారం గూర్చి వివరించారు. అన్నప్రాసన, అక్షరాభ్యాసం పోషణ ప్రతిజ్ఞ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీడీవో విజయ్ కుమార్, స్పెషల్ ఆఫీసర్ సురేందర్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, డాక్టర్ జవేరియా, పాఠశాల హెచ్‌ఎం లక్ష్మణరావు, ఎంపీపీఎస్ హెచ్‌ఎం శ్రీనివాసరావు, సెక్రటరీ సాగర్ వీవో అధ్యక్షురాలు మంగ, అంగన్వాడీ టీచర్ భారతి, ఫీల్డ్ అసిస్టెంట్ సుగుణ, తల్లులు, కిశోర బాలికలు పాల్గొన్నారు.